31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 15 ఏప్రిల్ 2026 పేజీలు : 8

## విద్యార్థుల కఠిన శ్రమతోనే ఉత్తమ ఫలితాలు

### అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 14 :** విద్యార్థుల కఠిన శ్రమ, అధ్యాపకుల సరైన మార్గనిర్దేశనంతో ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి. నరేందర్రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో అల్ఫోర్స్ కళాశాలలో ఇటీవలే విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థులను డా. నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం.పి.సి, బై.పి.సి, సి.ఈ.సి, ఎం.ఈ.సి విభాగాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారన్నారు. ఎంపిసి ఫస్ట్ ఇయర్ జీ స్నేహిత, 468/470, రాచర్ల ఆశ్విత వర్మ,- 468/470, తుమ్మనపల్లి సహస్ర- 468/470, లవంగ శ్రీజ- 468/470 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా -2లో



# వ్యక్తి కంటే పార్టీ ముఖ్యం

**జీవన్ రెడ్డికి ఏమి తక్కువ చేయలేదు.**
**మొండి పట్టుదలతో జీవన్ రెడ్డి పార్టీ వీడారు.**
**జగిత్యాల నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**
**జగిత్యాల ముఖ్య నాయకులతో ముగిసిన సీఎం రేవంత్ రెడ్డి భేటీ**

**జగిత్యాల, ఏప్రిల్ 14:** వ్యక్తికంటే పార్టీ ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.రాష్ట్రంలో పరిస్థితులను పంచుకోవాలనే మీతో సమావేశమయ్యామని పేర్కొన్నారు. మంగళవారం జగిత్యాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జగిత్యాల నాయకులతో మాట్లాడుతూ తాము ఎప్పుడూ జీవన్ రెడ్డిని తక్కువ చేసి చూడలేదని, ఆయన మర్యాదను తగ్గించేలా మాట్లాడలేదని, ఆయన గౌరవాన్ని తగ్గించేలా వ్యవహరించలేదన్నారు. 2023 ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం అంతా కష్టపడ్డామని గుర్తు చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆయనను కరీంనగర్ నుంచి పోటీ చేయాలని సూచించామని, ఆయన నిజామాబాద్ నుంచి పోటీ చేస్తానని కోరినా పార్టీ టికెట్ ఇచ్చిందన్నారు. దురదృష్టవశాత్తు ఆయన ఓడిపోయారని, మున్సిపల్ ఎన్నికల్లో కూడా జీవన్ రెడ్డి సూచించిన వారికే టికెట్లు ఇచ్చామని, భవిష్యత్ లో ఆయనకు, ఆయన కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్ కు హామీ ఇచ్చినా వినలేదన్నారు. మొండి పట్టుతో జీవన్ రెడ్డి పార్టీ వీడారని, 40 ఏండ్లు ఆయన కోసం పనిచేసిన కార్యకర్తలను మోసం చేసి... దుర్మార్గుడైన కెసిఆర్ తో జతకట్టారన్నారు. జీవన్ రెడ్డి లాంటి వ్యక్తి కేసీఆర్ దగ్గర చేతులు కట్టుకుని నిలబడటం 2లో



## జగిత్యాల నుండే

# కేసిఆర్ జైత్రయాత్ర

**-కేసిఆర్ తో కలసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నా**
**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 14 :** జగిత్యాల నుండే మారోమారు కేసిఆర్ జైత్రయాత్ర ప్రారంభమవుతుందని, మాజీ సీఎం కేసిఆర్ తో కలసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని జెడ్పీ వైస్ చైర్పర్సన్ హరిచరణ్ రావు స్వగృహంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో మాజీ మంత్రి జీవన్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలసి హజరయ్యారు. ఈ సందర్భంగామాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ తో ప్రయాణం రాజకీయ జీవితంలో నూతన అధ్యాయమన్నారు. తనకు కేసీఆర్ తో అనుబంధం ఈనాటిది కాదని, తెలంగాణ ఉద్యమ సారధిగా పోరాటం చేసిన నాయకుడు కేసీఆర్ అని, గతంలో రాజకీయ పార్టీ ప్రతినిధిగా కేసీఆర్ పై పోటీ చేశానన్నారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణం కోసం కెసిఆర్ దశాబ్దకాలం కృషిచేశారని, రైతు బిడ్డగా రైతు సంక్షేమం కోసం రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. గోదావరి నదీ జలాలను సద్వినియోగం చేసుకోవాలని దిగువన మేడిగడ్డ వద్ద 300 టీఎంసిల నీటి లభ్యత ఉంటుందని బ్యారేజీల నిర్మాణం చేపట్టారని గుర్తు చేశారు. నీటి వనరులతో తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తుల్లో పంజాబ్, -2లో

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా

# విద్యకు పెద్ద పీట

**-తెలంగాణ పాఠ్యాంశాల్లో అంబేద్కర్ చరిత్రను చేర్చాలి.**
**-రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 14 :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం అనే సిద్ధాంతానికి అనుగుణంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం డా.బి ఆర్ అంబేద్కర్ 135 వ, జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సామాజిక న్యాయం, సమానత్వం లక్ష్యంగా పలు సాహసోపేతనిర్ణయాలు తీసుకుంటు న్నట్లు వెల్లడించారు. తెలంగాణరాష్ట్రంలో దళిత, గిరిజన,బీసీ, మైనార్టీ వర్గాలకు తారతమ్యం లేకుండా 2లో

## కొందరివాడు కాదు అంబేద్కర్ అందరివాడు

-ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 14 :** బిఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరివాడని కమాన్ పూర్ చైర్మన్ వైనాల రాజు అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో భాగంగా వైనాల రాజు మాట్లాడుతూ మన దేశం భిన్న సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, ఆహారపు అలవాట్లు కలిగిన దేశం.అణగారిన వారికి ప్రత్యేక హక్కులు అవకాశాలు ఉన్నప్పుడే బడుగు, బలహీనవర్గాలు, కార్మిక వర్గాలు అభివృద్ధి చెందుతాయని అంబేద్కర్ భావించి వారికి ఆ దిశగా హక్కులు కల్పించారన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రవీణ్ నాయక్, సిద్ధం కృష్ణ, పుల్లెల సతీష్, ఆ రేలి శ్రీనివాస్, దాసరి గట్టయ్య, పాల్గొన్న. అలాగే గుండారం గ్రామపంచాయతీలో జంగిల్ పోచాలు, కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ , రొంపి కుంట గుమ్మడి శ్రీనివాస , సిద్ది పల్లె బంగారు కళ్యాణి మహేష్ జూలపల్లి పోల్ దాసరి వనిత సాయికుమార్, పెంచికలపేట పల్లె మాధవి నారాయణ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

## వ్యక్తికంటే పార్టీ ముఖ్యం

**మొదటి పేజీ తరువాయి...** అత్యంత బాధాకరమన్నారు. జగిత్యాల కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మగౌరవాన్ని జీవన్ రెడ్డి కేసీఆర్ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, ఆయన వయసుకు,అనుభవానికి ఇది తగదన్నారు. ఈనాటికీ తాను ఆయన గౌరవానికి భంగం కలిగేలా ఒక్క మాట మాట్లాడలేదన్నారు. కుట్రలను తిప్పి కొట్టాలని మనం ప్రయత్నం చేస్తుంటే... ఆయన వెళ్లి అక్కడ చేరారని, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడతామంటే నిలబెట్టడం తప్పా అని ప్రశ్నించారు. నేను చేస్తుంది మంచో చెడో మీరే ఆలోచించాలని, ఎవరు ఏమిటి అన్నది కాలమే నిర్ణయిస్తుందన్నారు. అండగా నిలబడండి... మళ్లీ కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొద్దామన్నారు. ధైర్యంగా ఉండాలని, త్వరలోనే కార్యకర్తలను కలిసేందుకు జగిత్యాలకు వస్తానని, అంతా కలిసికట్టుగా జగిత్యాలను అభివృద్ధి చేసుకుందామని, వ్యక్తికంటే పార్టీ ముఖ్యమని నిరూపించిన మీ అందరినీ అభినందిస్తున్నానన్నారు.

## విద్యార్థుల కఠిన శ్రమతోనే...

**మొదటి పేజీ తరువాయి...** సహస్ర 467/470 జోసెఫ్ 467/470 మరియమ్, 467/470, టి. అప్తిచంద్ర 467/470 మార్కులు సాధించారు. ఎంపిసి సెకండ్ ఇయర్ లో లహరి సందరికారి -995/1000- మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, నవ్య పల్లికొండ 994, లాస్య రెడ్డి గోగురి 993 మార్కులు సాధించారని తెలిపారు. బైపిసి విభాగం సెకండ్ ఇయర్ అన్సా హురియా 994/1000, సోబియా తస్నీమ్ 994/1000, రీష ఫాతిమా 993/1000 మార్కులతో సత్తా చాటారు. బైపిసి ఫస్ట్ఇయర్ అల్మాస్ ఫాతిమా -438/440- శ్రీలక్ష్మి 437/440 మార్కులు, ఎల్ శ్రీలక్ష్మి 437/440, హనఫా హననియా 436 / 440, నబియా నౌసిన్ 436/440, సఫరా జుఫీషా 436/440, ఏం అక్షయ 436/440, మార్కులు సాధించారని, సిఈసి విభాగం ఫస్ట్ ఇయర్ లో అన్నం మెహరోజ్ -494/500, డి వైష్ణవి 491/500, కే శ్రీ వర్ష 488/500, కే ప్రణీత 488/500 అత్యుత్తమ ప్రతిభ కనబరచగా, సిఈసి సెకండ్ ఇయర్ లో బావజ్ఞ పెల్లె -987-- ఎండి సంసియా 984/1000, మౌనిక 984/1000, అర్పాత్ అనీమ్ 983 / 1000 మార్కులు సాధించారన్నారు. ఎంఈసి సెకండ్ ఇయర్లో నిస్మా తబస్సుమ్ 980/1000 మార్కులతో ఘన విజయం సాధించారన్నారు.

## అంబేద్కర్ సమాజ అభివృద్ధికి దిక్సూచి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 14:** సామాజిక వివక్షను జయించి, అత్యున్నత విద్యను సాధించిన గొప్ప మేధావిగా,భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పిస్తూ భారత దేశ అభివృద్ధికి, అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి గా అభివర్ణించారు.

# జగిత్యాల నుండే...

**మొదటి పేజీ తరువాయి...**హర్యానా రాష్ట్రాలతో పోటీ పడుతుందన్నారు. ఎస్ఎల్బిసి నిర్మాణ దశలో కుంగిపోయి కార్మికులు మృతి చెందిన నిర్మాణ పనులు చేపడుతున్నారని, మేడిగడ్డ పునర్నిర్మాణం చేపట్టకుండా కేసీఆర్ ను దోషిగా చూపే ప్రయత్నంలో భాగంగా బ్యారేజ్ల మరమ్మతులు చేపట్టలేదని, కరువు వస్తే రేవంత్ రెడ్డి బాధ్యులు అవుతారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి కళ్ళు తెరవడం సంతోషమన్నారు. కేసీఆర్ ఆడబిడ్డల కోసం కళ్యాణ లక్ష్మీ 50 వేల నుండి లక్షకు పెంచారని, కేసీఆర్ రూ.10 వేల రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి రూ.15 వేల రైతుభరోసా కల్పిస్తామని చెప్పి అసలుకే మోసం చేసిందన్నారు. కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలనేది ప్రజల్లో వచ్చిన ఆలోచన అని, రేవంత్ రెడ్డి పోవాలి.. కెసిఆర్ రావాలి.. కెసిఆర్ పాలనే బాగుండే అనే భావన ప్రజల్లో వచ్చిందన్నారు. కేసీఆర్ తో తన ప్రయాణం కొత్త అనుభూతి అని, గతంలో తాను బోర్నపల్లి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగానే, మాజీ సీఎం కేసీఆర్ స్పందించి రూ.70 కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. జగిత్యాల నుంచే కేసిఆర్ జైత్ర యాత్ర మొదలవుతోందని, తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ అధికారంలోకి రావడమే ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. అనంతరం మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత, మాజీ వైఎస్ చైర్మన్ హరిచరణ్ రావు, పురుషోత్తం రావులు మాట్లాడుతూ జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలోకి రావడం అదృష్టమన్నారు. జీవన్ రెడ్డిని పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని, నిస్వార్థంగా సేవ చేసే నాయకులు, నిబద్ధత గల = నాయకులు జీవన్ రెడ్డికి అందరం సహకరిస్తామన్నారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా ఆయనతో కలిసి పని చేస్తామని, జీవన్ రెడ్డి రాకతో బీ ఆర్ ఎస్ కు కొండంత అండగా దొరికిందని, ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడే నాయకుడు జీవన్ రెడ్డి అని వారు పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా...

**మొదటి పేజీ తరువాయి....** నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో సుమారు 25 ఎకరాల్లో రూ, లు 200 కోట్ల వ్యయంతో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్" ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించి నట్లు,ఈ పాఠశాలలు భవిష్యత్ తరాలకు సమగ్ర విద్య, వ్యక్తిత్వ వికాస కేంద్రాలుగా నిలుస్తాయన్నారు ప్రపంచ మేధావి అయిన బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నా రు. చిన్నరాష్ట్రాల ఏర్పాటు అభివృద్ధికిదోహదం చేస్తుందని అంబేద్కర్ పేర్కొన్న సిద్ధాంతం ప్రకారమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని ఆయనవివరించారు. దళిత, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచిన ఘనత ప్రజా ప్రభుత్వానిదని మంత్రి స్పష్టం చేశారు. ఈ చర్యల ఫలితం గా ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా దళిత విద్యార్థులు సివిల్స్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబర్చి ఐఏఎస్, ఐపీఎస్ తో పాటు గ్రూప్ ఉద్యోగాల వంటి పోటీ పరీక్షల్లో విజయాలు సాధిస్తున్నారని కొనియాడారు.125 ఏళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1000 కోట్ల నిధులు కేటాయించడం ద్వారా విద్యారంగా నికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని మంత్రి తెలిపారు.దేశవ్యాప్తంగా దళిత, గిరిజన, బడుగు వర్గాలు, మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎత్తిచూపుతూ ఐక్యతను పెంపొందించేందుకు రాహుల్ గాంధీ చేపట్టిన యాత్ర గొప్పదని మంత్రి కొనియాడారు. తెలంగాణ ప్రజలు దొరల, నియంతృ త్వ పాలనకు ముగింపుపలికి మార్పు కోరుకుని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని మంత్రి గుర్తుచేశారు. ఈ ప్రభుత్వంలో దళిత వర్గాల నాయకులకు పెద్దపీట వేస్తున్నారని, తాను ఒక సాధారణ కార్యకర్త నుంచి మంత్రి స్థాయికి ఎదిగడమే ఇందుకు నిదర్శనమన్నా రు.తెలంగాణ విద్యార్థుల పాఠ్యాం శాల్లో అంబేద్కర్ చరిత్రను చేర్చాలని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి అడ్లూరి కోరారు.ఇది భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యే లు,ఎమ్మెల్సీలు, ప్రముఖ నాయకులు, పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను జగిత్యాలలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి అనంతరం ఏర్పాటు చేసిన వేదిక వద్ద గల అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల విలువలను రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సూచించారు. యువత విద్యను సాధనంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సామాజిక న్యాయం సాధించడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని తెలిపారు. రాజ్యాంగం ద్వారానే ఏర్పడిన ప్రభుత్వాలు అభివృద్ధి మరియుసంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఉండి రాజ్యాంగ విలువలకు కట్టుబడి రాజ్యాంగం అందించిన అవకాశాలను ఉపయోగించుకొని వ్యక్తిగతంగా ఎదిగి జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు.ఆర్థిక అసమానతలను తొలగించాలంటే విద్య ద్వారానే సాధ్యమని మనందరం మన పిల్లలతో పాటు చదువుకోలేని వారికి చదువు విలువ తెలిపి చదివుకునేలా చేయాలని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మహిళా రిజర్వేషన్లు, వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అన్నారు. ప్రపంచ స్థాయిలోనే అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ స్మృతి వరం అంబేద్కర్ స్టడీ సర్కిల్, అంబేద్కర్ స్మృతి వనం, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబెద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ముఖ్యంగా మౌలిక హక్కులు, దిశానిర్దేశక సూత్రాలు పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన ఆర్టికల్స్ గురించి సవివరంగా తెలుసుకోవాలని అన్నారు.

# ఒకే సంస్థ ఒకేరూల్ అమలు చేయాలి

**-ఆర్టిజన్,అన్మాన్‌ల ఏడవ రోజు సమ్మె**
**-పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహణ**
**-అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (14) :**ఒకే సంస్థ ఒకే రూల్ అమలు చేయాలని కోరుతూ టివిఎఈ జెఎసి లో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ లో అర్టిజన్, అన్మాన్ కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మె మంగళవారం ఏడవ రోజు సమ్మె కొనసాగింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా సమ్మె శిబిరంలో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేసి 135 వ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం కార్మికుల పట్ల ప్రభుత్వం, విద్యుత్ శాఖ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం రానందున. పటణం లో ప్రదాన రహదారి పైన శాంతియుత ర్యాలీ చేశారు. స్టాండింగ్ ఆర్డర్ రూల్స్ రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాల్లు అర్పించి, చిత్రపటానికి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. రాజ్యాంగంలో ఉండే విధంగా మాకు ఒకే సంస్థ ఒకేరుల్ ఉండాలని ప్రస్తుతం ఉన్న రాజ్యాంగబద్ధంగా మాకు ఎపి ఎస్ ఈ బి రూల్స్ అమలు కావాలని ప్రభుత్వాన్ని, యజమానియాన్ని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను విరమిచమని కార్మికులు పెర్కోన్నారు. ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా కో చైర్మన్ కాశెట్టి రాంబాబు,డివిజన్ కో కన్వీనర్ పాలడగు రాజేంధర్,కార్మికులు పరమేశ్వర్,విజయ్,సాగర్ ,శ్రీకాంత్, రమేష్, లోకేష్, రంజిత్, శరణ్య,ధరణి,హాశూ,పరమేశ్వర్,నాగార్జున కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డా. బీ.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి ఎండపల్లి ఏప్రిల్ 14 :** ఎండపల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, మండల ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల తాజా, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కూడా హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సభలో పలువురు నేతలు మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాధాన్యతపై ఆయన ఇచ్చిన సందేశాలు ప్రతిఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. యువత విద్యను ఆయుధంగా చేసుకుని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం సందర్భంగా జైభీమ్ నినాదాలతో ప్రాంతం మార్మోగగా, అనంతరం కేక్ కటింగ్ చేసి పాల్గొన్న వారికి స్వీట్లు పంపిణీ చేశారు.

# అంబేద్కర్ జయంతి క్రికెట్ టోర్ని విజేతలకు బహుమతుల ప్రధానం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (14) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా యువకులకు క్రికెట్ టోర్నమెంట్‌ను ముందస్తుగా నిర్వహించారు.క్రికెట్ టోర్నమెంట్ స్పాన్సర్ గ్రామసర్పంచ్‌తరి రామానుజం గ్రామంలోని రామాలయ ప్రాంగణ క్రీడామైదానంలో క్రికెట్ ఆడించారు. టోర్నమెంట్లో నాలుగు జట్లు పాల్గొన్నాయి. ఫైనల్లో ఎన్టీఆర్ నగర్ జట్టు గాంధీనగర్ జట్లుతలపడయి. టోర్నీలో గెలుపొందిన విన్నర్ ఎన్ టీ ఆర్ నగర్,రన్నర్ గాంధీ నగర్ వారు నిలువగాఅంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం బహుమతులు నగదును అందజేశారు. ఈకార్యక్రమం లోయామపుర్ సహకారసంఘ మాజీ చైర్మన్ అంకతి రాజన్న,ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్,ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్,మాజీ సర్పంచ్ బుడుత సుదర్శన్,న్యూవిజన్‌స్కూల్‌కరస్పాండెంట్ గుమ్మల్ల తిరుపతి,నాయకులు పెంట లింబద్రి,దేశేట్టి రాజరెడ్డి,నాంపల్లి వెంకటాద్రి,బుర్రి ముత్యం,రాదరపు దేవదాస్,పుప్పాల నాగేశ్,కోంపెల్లి మహేంధర్ రావు,అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుమ్మల గంగన్న,అలయ కమిటీ చైర్మన్ కోబ్బజి లక్ష్మి నర్సయ్య, టోర్నీ ఆర్గనైజర్స్ పట్నం నవీన్,లంక సురేష్, కొత్తూరి ఉదయ్,చిట్యాల రాజకుమార్,వార్డుల సభ్యులు దోనికెన రాజేశ్,గోపు రాజేంధర్,మాల సంఘ అధ్యక్షులు అసతి నడ్పి రాజం,పట్నం రాములు,మాదిగ సంఘ అధ్యక్షులు లంక నరేష్,కోంపెల్లి రాజయ్య, పట్నం లక్ష్మణ్ యూత్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మావోయిస్టు నేత తిపిరి తిరుపతికి ఘన సన్మానం



**చురకలు విలేకరి కోరుట్ల ఏప్రిల్ 14 :** మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి తిపిరి తిరుపతి అలియాస్ దేవుజి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘం వద్దకు చేరుకోగా కుల సంఘ సభ్యులతో పాటు ఇతర సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు అనంతరం మాజీ కౌన్సిలర్ బలిజ పద్మ నివాసానికి వెళ్లిన తిపిరి తిరుపతి ను పూలమాలలతో మర్యాద పూర్వకంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన తన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అక్కడి వారితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి సంఘ నాయకులు సామల వేణుగోపాల్ గురుమంతుల సత్తయ్య బలిజ శివప్రసాద్ మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల కోసం కృషిచేయ్యాలి

**-మండలంలో అంబెద్కర్ జయంతి వేడుకలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (14) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, వేములకుర్తి,ఫకిర్ కోండపుర్,బర్దిపుర్,ములరాంపుర్,ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ,డబ్బ,అమ్మకపేట్, ఇబ్రహింపట్నం,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద అంబెడ్కర్ విగ్రహం కు పాలభిషేకంచేసి,పూల మాలలు వేసి జయంతి నిర్వహించారు. ఈ సంధర్భంగా పలువురు మాట్లాడుతూ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని గుర్తుచేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను,అనితర సాధ్యమైన కృషిని గుర్తు చేసుకున్నారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతి జరిగింది. ఈకార్యక్రమంలో అయాగ్రామల సర్పంచ్, ప్రజాప్రతినిధులు,పంచాయతీ కార్యదర్శులు ,నాయకులు ,పలు సంఘల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (14) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీలకు మంగళవారం అంబేద్కర్ జయంతి సంధర్భంగా డబ్బా గ్రామ ఉపసర్పంచ్ రాపల్లి మహేష్, వార్డు సభ్యులు కనుక నాగరాజ్ బైండ్ల విశాల్, ఉపాధి హామీ మేటి మహేష్, వన సేవకులు చీకటి వేణు లను శాలువాతో ఘనంగా సత్కరించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఉపాధి హామీ కూలీలు ఎండ వేడిమికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్,కనుక జగ్గన్న,గొర్రె రాజేష్, ఆకు రమేష్,నరేష్,అనిల్,రంజిత్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన కోమిరెడ్డి లింగారెడ్డి



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 14 :** అంబేద్కర్ పార్క్‌లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు కొమ్మిరెడ్డి లింగారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ జయంతి కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గంగోనీ బాలయ్య, మాజీ బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ అల్లాల సత్యనారాయణతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు

**-కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు**



**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (14) :** అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందజేస్తుందని జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం లోని తిమ్మాపూర్ తండ గ్రామనికి చెందిన భూక్య లావణ్య-శేఖర్‌లు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా మంగళవారం నుతన గృహ ప్రవేశం చేశారు. కోరుట్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ప్రారంభించారు. నర్సింగరావు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న అన్నారు .అనంతరం గ్రామానికి చెందిన 5 ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవెంధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు కశీరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎస్‌సి సెల్ మండల్ అధ్యక్షుడు దూదిగం గంగాధర్, సర్పంచ్‌లు బస శ్రావణ్, బండి రాజేష్, కాంగ్రెస్ నాయకులు మహిపాల్‌నాయక్, ఉప సర్పంచ్ సుధాకర్ నాయక్, వెల్పుల శ్రీనివాసరావు, తిమ్మని రాములు, ఎలిసే రాజు, పిట్టలవంశీ, కనుక జగన్, వాల్గొట్ నరేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం వద్దకు చేరిన జగిత్యాల పంచాయితీ

**-సీఎంను కలిసేందుకు హైద్రాబాద్ కు తరలిన నాయకులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 14 :** జగిత్యాల కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు బహిర్గంతం కాగా, సోమవారం సీఎం రేవంత్ రెడ్డితో భేటి కావాల్సిన జగిత్యాల సీనియర్ కాంగ్రెస్ నాయకుల భేటి వాయిదా పడగా, మంగళవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ లభించింది. జగిత్యాల డిసిసి అధ్యక్షుడు గాజెంగి నందయ్య ఆధ్వర్యంలో మంగళవారం సుమారు 70 మంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీఎం రేవంత్రెడ్డిని కలిసేందుకు హైద్రాబాద్ కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు గాజెంగి నందయ్య మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కష్టనష్టాలకు ఓర్చి పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఇప్పటికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సరైన గుర్తింపు లభించడం లేదని, దీంతో ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, రాబోయే రోజుల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీలో సీనియర్లకు సముచిత స్థానం కల్పించాలని కోరనున్నట్లు తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 14 :** ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటి యార్డులో మంగళవారం మార్కెట్ కమిటి చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటి కార్యాలయ ఆవరణలో రాజ్యాంగ రూపకర్త, సమ సమాజ నిర్మాణ దార నికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు .అంబెద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులుర్పించారు. ఈ సంధర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ సేవలను గుర్తుచేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కొనియాడారు. అంటరాని వర్గాలుగా తరతరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసివారి సామాజిక గౌరవం ఇనుమడింప చేసే దిశగా అంబేద్కర్ స్ఫూర్తి దళిత జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు వారి రిజర్వేషన్ అనుగుణముగా ప్రస్తుతం ధర్మపురి మార్కెట్ కమిటి చైర్ పర్సన్ గా నియమితులు అయ్యామని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ సంగ నర్సింహులు పాలకవర్గ సభ్యులు గంధం రాజయ్య, ఎండి రాఫియొద్దిన్, కాశెట్టి రాజేష్, ఎన్నం మధుకర్ రెడ్డి, గునిశెట్టి అంజయ్య, దైతా శ్రీనివాస్ గారు, వాంకుదొ త్ గీతాంజలి విజయ్, రైతులు హమలిలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 14 :** డాక్టర్‌బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని మండలంలోని వెల్లుల్ల, జగ్గాసాగర్, మెట్లచిట్టాపూర్, చౌలమాద్ది, కోనరావుపేట, రంగరావుపేట, బండలింగాపూర్, ఆత్మకూర్ ఆయా గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాలలో గ్రామపాలన అధికారులు మరియు యువజనా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించు కున్నారు. బండలింగా పూర్ గ్రామంలో అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రాంనూతన విగ్రహావిష్కరణ చేయగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాల్గొని విగ్రహాలను ఆవిష్కరించారు. ఆత్మకూర్ యువజన మాల సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోరుట్లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 14 :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని సీనియర్ జర్నలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేశారు అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అనిల్ పాల్గొని ప్రారంభించారు. అదేవిధంగా విగ్రహ కమిటీ అధ్యక్షుడు ఉయ్యాల నరసయ్య, కార్యదర్శి చిట్యాల లచ్చయ్య కోశాధికారి పసుల చిన్నయ్య డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్ పలువురు కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కోరుట్ల పట్టణంలో ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఏప్రిల్, 14 :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించి వాటిని కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. అలాగే వాహనం నడుపుతూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ ఉపయోగించడం మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అవగాహన కల్పించారు. ఇతరుల ప్రాణాలకు హాని కలగకుండా బాధ్యతగా వ్యవహరించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు వందమంది ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటి భోజనానికి మొగ్గు చూపండి

**-శేఖల్ల సర్పంచ్ పర్శ రమేష్ పిలుపు**



**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 14 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శకల్ల గ్రామంలో ఐసీడిఎస్ ఆధ్వర్యంలో జంక్‌ఫుడ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి శకల్ల సర్పంచ్ పరశురాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బయట లభించే తినుబండారాలు, కల్తీ నూనె వాడకం వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "బయటి ఆహారం వద్దు, ఇంటి ఆహారం ముద్దు" అని పిలుపునిచ్చారు. ఆరోగ్యంగా ఉండాలంటే ఇంట్లోనే తయారుచేసిన ఆహారాన్ని తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చేపలు, మాంసం, విటమిన్లు, ప్రోటీన్లు ఉండే పదార్థాలు తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల బుచ్చయ్య, సహన్య, పంచాయతీ కార్యదర్శి రజిత, ఆశా వర్కర్ పుష్పలత, వార్డు మెంబర్ జంగిలి రమేష్, అంగన్‌వాడీ టీచర్లు తబిత, శ్రీదేవితో పాటు తల్లులు, పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

**-మహాత్ముల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో జయంతి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 14 :** రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతివేడుకలు ఎల్లారెడ్డిపేట మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరిగాయి.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మాలసంక్షేమ సంఘం మాదిగ సంక్షేమ సంఘం తో పాటు మహాత్ముల జయంతి ఉత్సవాల కమిటీ తో పాటు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ఎల్లారెడ్డిపేట ముస్లిం మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఆయన సేవలను స్మరించుకొని నేతలు అంబేడ్కర్ విగ్రహాలకు,చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్ముల జయంతి ఉత్సవాలకమిటీ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షులు బండారి బాల్రెడ్డి అధ్యక్షతన సభ జరిగింది, మొదట జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కటింగ్ చేసి జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.జయంతి ఉత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏజీపీ పసుల కృష్ణ మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అతి కొద్దిమందిలో అంబేడ్కర్ ఒకరని,ఐక్యరాజ్యసమితితో పాటు 132దేశాల్లో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నారని ఆయన కీర్తిని చాటారు,డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ (1891-1956) భారత రాజ్యాంగ నిర్మాత గొప్ప సంఘ సంస్కర్త ,దళితుల హక్కుల పోరాట యోధుడు అని కొనియాడారు.మహారాష్ట్రలోని దళిత కుటుంబంలో జన్మించి,కుల వివక్షను ఎదుర్కొన్నా అపార విద్యా భ్యాసంతో ఉన్నత స్థానానికి ఎదిగారన్నారు.స్వతంత్ర భారతదేశ మొదటి న్యాయశాఖ మంత్రిగా, భారత రాజ్యాంగం యొక్క డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా చారిత్రాత్మకపాత్ర పోషించారు. హిందూ ధర్మంలోని కులవ్యవస్థను నిరసిస్తూ,1956 అక్టోబర్ 14న బౌద్ధమతాన్ని స్వీకరించారన్నారు. ఏఎంసీ చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్ ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రెడ్డి సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ అంబేద్కర్ను సామాజిక సంస్కర్తగా చైతన్య స్ఫూర్తి ప్రదాతగా స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు.మహాజన్ సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ సర్పంచ్‌లు దోమ్మాటి నరసయ్య అందే సుభాష్ ఎలగందుల నరసింహులు కమిటీ కోకన్వీనర్ మీసం రాజం మాట్లాడుతూ అస్పృశ్యతను రూపు మాపేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఎనలేదేనని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన బాట ఆదర్శనీయమన్నారు.మహాత్ముల జయంతి కమిటీఆధ్వర్యంలో మహాత్ముల జయంతి వర్ధంతి ఉత్సవాలను మండల కేంద్రంలో ఇకనుండి జరుపుతామని వారు సహభికుల అర్షద్వనాల మధ్య ప్రకటించారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం వర్ధిల్లాలని భారత రాజ్యాంగం వర్ధిల్లాలని సభలో నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బందారపు బాల్రెడ్డి మహాత్ముల జయంతి కమిటీ గౌరవ అధ్యక్షులు నంది కిషన్ మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణ్‌రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్‌గౌస్ బాయ్ పందిళ్ళ లింగంగౌడ్ కమిటీకో కన్వీనర్లు గుర్రాల రాజిరెడ్డి కంచర్ల నర్సింలు అంతేర్పుల తిరుపతి సింగారం దేవరాజు అజ్మీరా తిరుపతి నాయక్ శివరాత్రి లక్ష్మణ్ కోనేటి పోచయ్య దండు శ్రీనివాస్ముదిరాజ్ ఎరుపుల శ్రీనివాస్ కొర్రి ప్రమోద్ మెండే శ్రీనివాస్ యాదవ్ ప్రధానకార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి,బిఆర్ఎస్ మండల మహిళాఅధ్యక్షురాలు అప్సరా అజ్జు , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్ మానుకకుమార్ యాదవ్ , మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు శంకర్,మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంతెరుపుల ఎల్లయ్య అంతేర్పుల గోపాల్ ఎరుపుల హోన్మయ్య ఎనుగందుల దేవరాజు ఆంజనేయులు బాయికాడి రామచంద్రం అంగూరి నవీన్ ప్రవీణ్ ఎరుపుల తిరుపతి గడ్డం జితేందర్ కొత్త చిన్నయ్య బుర్కా శ్రీనివాస్ జి డి శ్రీనివాస్ జర్నలిస్ట్ మజీద్ బుర్క బాబ్జి శామంతులు అనిల్ కుమార్ మజీద్ కమిటీ సభ్యులు సాదుల్లా జహంగీర్ యాకూబ్ వార్డు సభ్యులు ఎల్లారెడ్డిపేట గ్రామ వివిధ కుల సంఘాల పెద్దలు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబేద్కర్ సంఘాల ప్రతినిధులుపాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రభుత్వ టీచర్ తాళ్ల పెల్లి సత్య అంబేద్కర్ లేకుంటే ఏమైపోయే వారమో,,,,,,అనే పాట పాడగా జ్ఞానదీప్ హైస్కూల్లో పదో తరగతి చదివిన అంతేర్పుల వర్షిని దండమో దీన బాంధవా,అనే గీతాన్ని పాడి సభ్యుల అందర్ని ఏంతో ముగ్దులను చేసింది ఈ సందర్భంగా వారిని అభినందించి మహాత్ముల జయంతి కమిటీ ఘనంగా శాలువాలతో సన్మానించింది.

## హుజురాబాద్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం హుజురాబాద్ లో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నేతలు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు, అధికారులు, డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఐక్య కార్యాచరణ సమితి నేతలు బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సిద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జై భీమ్ నినాదాలతో అంబేద్కర్ కూడలి మారుమోగిపోయింది. స్థానిక మునిసిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని, మునిసిపల్ కౌన్సిలర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పలుచోట్ల సమావేశాలు నిర్వహించారు.

## బ్లూ కోల్ట్ సిబ్బందికి హెల్మెట్లు అందజేసిన డీజీపీ



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఏప్రిల్, 14 :** నిర్మల్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల బ్లూ కోల్ట్ సిబ్బందికి ఈరోజు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేయడం జరిగింది. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు 2 హెల్మెట్ల చొప్పున మొత్తంగా 20 పోలీస్ స్టేషన్లకు 40 హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలియ జేశారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ విధులు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా తమ ప్రాణ భద్రతను కాపాడుకోవడంతో పాటు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తో పాటు జిల్లా ఎస్పీ.జానకి షర్మిల,భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా,నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్,జిల్లా పోలీసు అధికారులు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల బ్లూ కోల్టు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 14 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామంలో మంగళవారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వీణవంక బిజెపి మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదల పాలిట ఆశాజ్యోతి అభాగ్యుల పాలిట భవిష్యత్ క్రాంతి అసమనాతాలని చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు వేకువ తెచ్చేందుకు వచ్చిన వేగుచుక్క అని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రచించిన గొప్ప వ్యక్తి మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవల గురించి ఎంత చెప్పినా తక్కువే అని వారి జయంతి సందర్భంగా వారి సేవలను కొనియాడారు.కొండపాక సర్పంచ్ దాట్ల వీరాస్వామి, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, ఉడుత కుమార్,మారం తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డి,అప్పని కొమురయ్య, నాగుల శీను, బొంగుని ఎల్లా గౌడ్ ,వరుకొలు రాజు, కర్ర రమణారెడ్డి, హరికృష్ణ,మల్లేష్, కుమార్ పాల్గొన్నారు.

## కెసిఆర్ కప్పు గెలిచిన దుమాల జట్టు

**-మొదటి బహుమతి గా 50,000**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 14 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెసిఆర్ క్రికెట్ కప్పు పోటీలలో కెసిఆర్ కప్పు గెలిచిన దుమాల జట్టుకు మొదటి బహుమతిగా రూ .50వేల నగదును బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మండల అధ్యక్షులు వరుస కృష్ణ హరి, మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణ్ రావు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి తదితరులతో కలిసి క్రీడాకారులకు అందజేశారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఏప్రిల్, 14 :** భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పంచశీల జెండాను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు.అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కలెక్టర్ అధికారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, శ్రీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి దయానంద్, సీపీఓ జీవరత్నం, డిఈఓ భోజన్న, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఠాగూర్ సినిమాను మైమరిపించిన వన్ హాస్పిటల్ వైద్యుల తీరు

**-వన్ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి**
**-మహిళ మృతి చెందినప్పటికి వైద్యం పేరుతో డబ్బులు వసూలు చేశారు**
**-ఆసుపత్రి ఎం.డి మహేశ్ రెడ్డిపై మిగతా వైద్యులపై హత్య కేసు నమోదు చేయాలి**
**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ డిమాండ్**






**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 14 :** నగరంలో కోర్టు రోడ్డులో గల వన్ హాస్పిటల్ వైద్యుల తీరు ఠాగూర్ సినిమాను మైమర్పించింది. చనిపోయిన మహిళలకు వైద్యం అందిస్తున్నట్లు నటిస్తూ చికిత్స పేరుతో డబ్బులు వసూలు చేసే కార్యక్రమానికి వన్ హాస్పిటల్ యాజమాన్యం తెరలేపింది. వేములవాడ మండలం షాత్రాజూపల్లికి చెందిన సాహెబ్ బీ (60) గుండె సంబంధిత వ్యాధితో గత శుక్రవారం ఈనెల 10వతేదీన నగరం లోని కోర్టు రోడ్డులో గలవన్ ఆసుపత్రి లో చేరింది.యాంజియోగ్రామ్ నిర్వహించి అనంతరం వివిధ సాకుల పేరిట మంగళవారం ఆపరేషన్ చేశాక, తర్వాత మహిళ వైద్యం వికటించి సాహెబ్ బి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.వైద్యుల నిర్లక్ష్యంతో క్రమేపి వన్ హాస్పిటల్లో వైద్యం వికటిస్తూ చనిపోయే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని తక్షణమే ఈ ఆసుపత్రి అనుమతులను రద్దు చేయాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఆసుపత్రి ఎండి మహేష్ రెడ్డి తో పాటు ఈ ఆపరేషన్లో పాల్గొన్న వైద్యులందరిపై హత్య కేసు నమోదు చేయాలని జిల్లా పోలీస్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఎంతమంది చనిపోతే ఈ ఆసుపత్రి గుర్తింపును అనుమతులను రద్దు చేస్తారని ప్రశ్నించారు గడచిన వారం రోజుల్లో ఇద్దరూ వేములవాడకు సంబంధించిన వాసులు వైద్యం కోసం వచ్చి చనిపోయినట్లు విమర్శించారు. నిర్లక్ష్యంగా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలను తీస్తూన్న ఆస్పత్రిని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.చనిపోయిన మృతదేహానికి వైద్యం చేస్తున్నట్లు నటిస్తూ చికిత్స పేరుతో కొంటె సాకులు చెబుతూ డబ్బులు వసూళ్ల పర్వానికి ఆసుపత్రి యాజమాన్యం తెరలేపిందని ఆరోపించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలను తీస్తున్న ఆసుపత్రి యాజమాన్యం ప్రాణాలు పోయాక కొందరు బ్రోకర్లను పెట్టుకొని బేర సారాలకు దిగుతోందని విమర్శించారు. కాగా మృతురాలి కుమారులు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో సాహెబ్ బీ మృతి చెందిందని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. కుటుంబసభ్యుల దరఖాస్తును స్వీకరించి కరీంనగర్ రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు పోస్టుమార్టం నివేదిక ఆధారంగా సైతం కేసు నమోదు చేస్తామన్నారు.మృతురాలికి అండగా ఎంఐఎం పార్టీకి సంబంధించిన నాయకులు,ఇద్దరు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు తరలివచ్చారు.

# దేవాలయ నిర్మాణానికి గోల్కొండ సదానందం భారీ విరాళం

**-భక్తి భావం చాటుకున్న మాజీ సర్పంచ్ : ఉమా**
**-రేణుక ఎల్లమ్మ, కంఠ మహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.1,00,159 విరాళం**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఏప్రిల్ 14 :** మండలంలోని ధర్మారం గ్రామంలో నూతనంగా నిర్మించి, ప్రతిష్టించనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి సహిత కంఠ మహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ప్రముఖులు తమ ఉదారతను చాటుకున్నారు. గ్రామ మాజీ సర్పంచ్, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ గోల్కొండ ఉమా -సదానందం దంపతులు ఆలయ నిర్మాణ నిధికి రూ.1,00,159/- (అక్షరాలా లక్షా నూట యాభై తొమ్మిది రూపాయలు) భారీ విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ గోల్కొండ ఉమా - సదానందం దంపతులు మాట్లాడుతూగ్రామ దేవతల ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావడం తమ అదృష్టమని,భగవంతుని కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.తమ వంతు సహాయం గా ఈ విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేస్తున్నట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధిలో, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే గోల్కొండ సదానందం దంపతుల సేవా గుణాన్ని గ్రామ ప్రజలు కొనియాడారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు.ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

# పలు విగ్రహాల వద్ద శ్రద్ధాంజలి ఘటించిన ఎంపీ వంశీకృష్ణ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 14 :** మంథనిలో కాక వెంకట స్వామి,అంబేద్కర్,శ్రీపాదరావు విగ్రహా లకు ఎంపీ వంశీ నివాళులు అర్పించారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మంథనిలో డి. శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నిన్నటి రోజున ఢిల్లీలో ఉండడంతో ఆయన వర్ధంతికి హాజరు కాలేకపోయామని తెలిపారు. సర్పంచ్ స్థాయి నుండి అంచలంచలుగా ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా పనిచేసి ఆ పదవికి వన్నె తెచ్చిన నాయకుడు శ్రీపాదరావు అని ఎంపీ కొనియాడారు.అలాగే కాక వెంకటస్వామి మరియు శ్రీపాదరావు అత్యంత సన్నిహితులని,ఇద్దరూ కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా, మంథని నియోజకవర్గానికి అనేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.శ్రీపాదరావు రాజకీయ స్ఫూర్తి తోనే మేమందరం ప్రజాసేవలో పని చేస్తున్నామని పేర్కొన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంపీ కాక వెంకటస్వామి విగ్రహానికి,తదుపరి మంథనిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలు సమానత్వం,సామాజిక న్యాయం,విద్యా



ప్రాముఖ్యత ప్రతిఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.అక్కడ ఉన్న నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ కార్మికులు తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకురాగా, వాటిపై దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు సీఎం గారితో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి ప్రెస్ క్లబ్ ప్రతినిధుల పరామర్శ

**-రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత**



**చురకలు ప్రతినిధి ,హుజురాబాద్, ఏప్రిల్ 14 :** హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యుడు, జర్నలిస్ట్ మర్రి శ్రీనివాస్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా.. బాధిత కుటుంబాన్ని మంగళవారం పలువురు పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పరామర్శించారు. శ్రీనివాస్ తల్లి మర్రి కొమురమ్మ ఇటీవల పాముకాటుకు గురై మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ తరపున బాధిత కుటుంబానికి అండగా రూ. 10,000/- నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ ?"ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ తమ సభ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుంది. శ్రీనివాస్ కుటుంబానికి వచ్చిన ఈ కష్టం తీరనిది. ఆయన కుటుంబం ధైర్యంగా ఉండాలని కోరుకుంటూ, ప్రెస్ క్లబ్ తరపున ఎల్లవేళలా సహకారం ఉంటుందని భరోసా ఇస్తున్నాం."ఈ పరామర్శ కార్యక్రమంలో హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, సీనియర్ జర్నలిస్ట్ కోరం సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ గోస్కుల రాజకుమార్, రిపోర్టర్లు కుడికాల సాయి (మా అక్షరం), పోతరాజు సంపత్ (అక్షర నేస్తం), భరత రజనీకాంత్ (తెలంగాణ వాణి) తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి డా.బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివి : జిల్లా ఎస్పీ

**-ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు**
**-డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా Arrive-Aliveలో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమాలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 14 :** దేశానికి డా.బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివనీ జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే కొనియాడారు.భారతరత్న డా.బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారుజిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ కార్యక్రమాలు..జిల్లా వ్యాప్తంగా డా.బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకల సందర్భంగా ‘ాతీతీఅజవ ‘ాశ్రీఅజవ' కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా రోడ్డు భద్రతా కార్యక్రమాలు నిర్వహించి వాహనదారులు, ప్రజలతో కలిసి ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టాడం జరిగిందన్నారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించడం,సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ నటేష్,ఆర్.ఐ లు మధుకర్,రమేష్, ఎస్.ఐ కిరణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



# "డంపింగ్" యార్డ్‌తో రియల్ "ఢమాల్"

**-హుజురాబాద్‌లో దయనీయ స్థితిలో రియల్ ఎస్టేట్**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉంది హుజురాబాద్ రియల్ ఎస్టేట్ పరిస్థితి. అసలే రియల్ ఎస్టేట్ వ్యాపారం అంతంత మాత్రమే ఉండగా పట్టణం మీదుగా కాకుండా శివారు నుండి జాతీయ రహదారి నిర్మాణం జరగడం కూడా పట్టణంలో స్థిరాస్తి వ్యాపారం తగ్గడానికి కారణమైంది. అయితే తాజాగా రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ నిర్మాణం ప్రతి పాదించడంతో రియల్ ఎస్టేట్ మరింత తగ్గు ముఖం పట్టింది. ప్రస్తుతం ఎక్కడ చూసినా డంపింగ్ యార్డ్ నిర్మాణం పైనే చర్చ జరుగుతోంది. డంపింగ్ యార్డ్ నిర్మాణం జరిగితే హుజురాబాద్ కాలుష్య కోరల్లో చిక్కుకుంటుందని భావిస్తున్నారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ప్రజలు ఉద్యమం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు దీనిపై స్పందించలేదు. ఒకవేళ



డంపింగ్ యార్డ్ నిర్మాణం ఇక్కడ జరిగితే ప్రతినిత్యం కరీంనగర్ వరంగల్ పూర్వ జిల్లాల మునిసిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్ల నుండి వందల సంఖ్యలో చెత్తవాహనాలు హుజురాబాద్ కు ప్రతినిత్యం వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ డంపింగ్ యార్డ్ తో పాటు వేస్ట్ టు ఎనర్జీ అంటే చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను నిర్మించను న్నారు.దీని నిర్మాణం జరిగితే పెద్ద ఎత్తున కాలుష్యం వస్తుందని ప్రచారం ఉంది. ఇప్పటికే హైదరాబాద్ జవహర్ నగర్ లో అక్కడి ప్లాంట్ నుండి వస్తున్న కాలుష్యాన్ని పలువురు ఉదహరిస్తు న్నారు. డంపింగ్ యార్డ్ నిర్మాణంతో వచ్చే కాలుష్యం ప్రజల అనారోగ్యానికి కారణం అవుతుందనే ఆందోళన నెలకొంది. డంపింగ్ యార్డ్ నిర్మాణం పట్టణ శివారులోని సిరిసపల్లి రోడ్డులో జరగనుంది. దీంతో అక్కడి భూముల ధరలు ఒక్కసారిగా పడిపోయే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం కూడా మరో 500 ఎకరాలు ప్లాంట్ కోసం ఇక్కడ సేకరించే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.ఇదే జరిగితే సిరిసపల్లి రోడ్డులో ఇక రియల్ ఎస్టేట్ మూతపడి నట్టే అని పలువురు చెప్తున్నారు. నిజానికి గడిచిన పదేళ్లలో జమ్మికుంట రోడ్డులో రియల్ ఎస్టేట్ విపరీతంగా జరిగింది.కొత్తకొత్త నిర్మాణాలు వచ్చాయి .రంగాపూర్ వరకు హుజురాబాద్‌లో కలిసిపోయింది.డంపింగ్‌యార్డ్ నిర్మాణంతో అక్కడ ఉన్న వారంతా తమ ఇళ్ళు ఖాళీ చేసి వేరే చోటికి పోయే పరిస్థితి ఉంది. ముఖ్యంగా డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూముల ధరలు పూర్తిగా పడిపోయే పరిస్థితి దాపురించింది. మొన్నటిదాకా రూ.50లక్షల కు ఎకరం పలికిన ధర నేడు రూ.10లక్షలకు కూడా ఎవరు కొనే పరిస్థితి లేదు.ప్రధాన రహదారుల వెంట అటు ఇటు ఉన్న భూములు రెండు నుండి రూ.మూడు కోట్లకు ఎకరం ధర పలికాయి.కానీ నేడు రూ. 50 లక్షలకు కూడా ఎవరూ కొనే పరిస్థితి లేదు.గతంలో వందల సంఖ్యలో ప్రతిరోజు రిజిస్ట్రేషన్లు జరిగేవి. గత రెండేళ్లుగా క్రయవిక్రయాలు పూర్తిగా తగ్గాయి. ఒకటి రెండు రిజిస్ట్రేషన్లు మాత్రమే జరుగుతున్నాయి.ఎక్కువగా పార్టిషన్ డీడ్,గిఫ్ట్ డీడ్‌లకు సంబం ధించిన రిజిస్ట్రేషన్ లే ఉంటున్నాయి. చాలామంది తమ అవసరాలకు ఇళ్లను ప్లాట్లను భూములను విక్రయించాలని చూస్తున్నప్పటికీ ఎవరు ముందుకు రావడం లేదు.ఇటు తక్కువ ధరకు అమ్ముకోలేక ఎక్కువ ధర పెట్టే వారు దొరకక విక్రయించుదామనుకునేవారు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు తమ కుమార్తెల వివాహాలకు, పిల్లల ఉన్నత చదువులకు, అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయని అమ్ముదామన్నా ఎవరు కొనని పరిస్థితి నెలకొంది. ఒకవేళ డంపింగ్ యార్డ్ నిర్మాణమే జరిగితే ఇక రియల్ ఎస్టేట్ కు కష్టకాలమేనని అభిప్రాయం రియల్ వ్యాపారులు, ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**-ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి**

**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 14 :** రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్ అన్నారు. మంగళవారం పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి, అంబేద్కర్ విగ్రహానికి




పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న రిజర్వేషన్ ఫలాలు అంబేద్కర్ కృషి ఫలితం అన్నారు. అందరూ ఆయన మార్గం లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఇందారపు రామన్న మున్సిపల్ కమీషనర్,మామిల్ల శ్రీనివాస్ రావు, తహశీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు శ అయ్యోరీ వేణు, సంగనభట్ల సంతోషి,కొమురెల్లి పవన్, వాంకుడోత్ విజయ్ బాబు,జంజిరికాని సువర్ణ,వీరవేణి నాగలక్ష్మీ,సంగి ఆనంద్, జక్కు పద్మ,చుక్క సంధ్య,చిపిరిశెట్టి రాజేష్,వేముల రమాదేవి,వొజ్జల లక్ష్మణ్, ధర్మపురి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సంగెపు నర్సింహులు,బుగ్గారం మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు బాదినేని రాజేందర్, ధర్మపురి మండల అంబేద్కర్ కమిటీ చైర్మన్,జైన సహకార సంఘం మాజీ అధ్యక్షుడు సౌళ్ల సరేష్,అరికిల్లా సతీష్,నాగారం గ్రామసర్పంచ్ చిలు ముల లక్ష్మణ్,ధర్మపురి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జక్కు రవీందర్, నాయకులు సౌల్లా భీమయ్య, వేముల రాజేష్, సింహరాజు ప్రసాద్ సుముఖ్, అశెట్టి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు నివాళులర్పించిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 14 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగ రచనలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు,గౌరవం కల్పించడమే కాకుండా భారత దేశాన్ని ఒకశక్తివంతమై నప్రజాస్వామ్యదేశంగా నిలబెట్టిన ఘనత అంబెద్కర్ దక్కిందని పేర్కొన్నారు.సమాజంలో ఉన్న అసమానతలనుతొలిగించేందుకు యువత ఆయన మార్గాన్ని ఎంచుకోవా లని పిలుపునిచ్చారు.అనంతరం కోటిలింగాలలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయానికి ప్రహరీ గోడతో పాటు ఇతర పనులకు నిధులు కావాలని సర్పంచ్ పర్స కొటయ్య ఎంపీ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు.దీనికి ఆయన సానుకూలం గా స్పందించారు.మండల కేంద్రం లో అంబెద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో



జయంతిఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఛైర్మన్ రేగుంట నర్సయ్య,ఆలయ కమిటీ ఛైర్మన్ మెరుగు నరేష్ గౌడ్,నక్క సురేష్, కుశనపల్లి పోసమల్లు,ఒరుగంట రాజయ్య ధావుల శశి,ఎనగందుల నరేష్, శ్రావణ్,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 14 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మండల ముస్లిం కమిటీ కార్యాలయంలో మంగళవారం బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు,ఉపసర్పంచ్ బాల్ రెడ్డి,వార్డు సభ్యులు అంజలి,గోపాల్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ మండల అధ్యక్షులు బందారి బాల్ రెడ్డి,మెండే శ్రీనివాస్,ఆంజనేయులు,నారాయణ పాల్గొని మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా మన దేశంలో సమానత్వం నెలకొందన్నారు.రాజ్యాంగం ద్వారా విద్య,ఉద్యోగాలు,దేశ అభివృద్ధి సాధ్యమైంది అన్నారు. కుల మతాలకతీతంగా బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశ ప్రజల కోసం రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత దేశ ప్రతి పౌరుడిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ గ్రామ అధ్యక్షులు జహంగీర్,అయ్యుబ్,ఇర్ఫాన్, సాహెబ్, చాంద్ పాషా, డాక్టర్ అహమ్మద్, డీలర్ బాబా, లాల్ మొహమ్మద్, ఫోటో స్టూడియో షాదుల్, లతీఫ్, రజాక్, జాఫర్ షరీఫ్, షాబుద్దీన్, అజీముద్దీన్, ముస్తాక్, హాజీ, సత్తార్, రఫీక్, ధర్వేశ్, రాజ్యాంగాన్ని అజీజ్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 14 :** ధర్మపురి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్ మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయులు , భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మామిడాల శ్రీకాంత్, అసి స్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, అప్పల నిరంజన్, రౌత్ రాజేష్, బత్తిని ఇంద్రకరణ్, కలమడుగు కీర్తి, కస్తూరి శరత్, అవునురి నిర్మల, హరిప్రసాద్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యార్థికి సత్కారం



**చురకలు విలేకరి, మల్లాపూర్ ఏప్రిల్ 14 :** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో బైపీసీ విభాగంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన హసన్, జుబేదా కుమార్తె ఉజ్మాను గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం శాలువా పూలమాలతో సత్కరించారు. కాగా పలువురు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులను విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిట్ల లహరి, రాజేష్, ఉప సర్పంచ్ గానవేని నందిని, కార్యదర్శి వినిత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలి

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**-ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**
**-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, ఏప్రిల్ 14 :** అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరూ పాటు పడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు పూలమాలలు వేసి..ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలిలో రవాణా శాఖ ఆధ్వర్యంలో లిఅరైవ్ అలైవ్లో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. రవాణా శాఖ రూపొందించిన పోస్టర్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ అతిథులు ఆవిష్కరించారు. కులాంతర వివాహం చేసుకున్న 8 మంది జంటలకు రూ.2 లక్షల 50 వేల ప్రోత్సాహక బాండ్లను అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహనీయుల ఆలోచన విధానంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ దేశానికి స్వాతంత్ర్యశీ వచ్చాక భారత దేశానికి గొప్ప రాజ్యాంగానికి అందించారని గుర్తు చేశారు. వివిధ కులాల,మతాల ప్రాంతాల సమూహాల ఆలోచనకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య,భోజనం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారని, గురుకులాల డైట్, కాస్మొటిక్ ఛార్జీలను పెంచారని తెలిపారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందజేయాలని ఒకే రకమైన మెనూ తీసుకొచ్చారని వివరించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్యా శాఖ తన వద్ద పెట్టుకొని విద్య విధానంలో సమూల మార్పులు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని,ప్రతి నియోజక వర్గనికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు .ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు వచ్చి వారి సమస్యలు తమ,అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారని తెలిపారు .ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని,దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ పేర్కొన్నారు.సొంతింటి నిర్మాణం కోసం రూ.5లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నామని తెలిపారు.నేతన్నలకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు.సుమారు రూ.1000 కోట్లతో రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇచ్చిన సూచనలు సలహాలు పాటిస్తున్నామని చెప్పారు.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సభలో మాట్లాడిన వారి మాటలు పరిగణలోకి తీసుకొని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగాబాబు జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణం చేసుకుందామని చెప్పారు.వేములవాడ లో 26 లక్షలతో అంబేద్కర్ చౌరస్తా ను ఆధునీకరించడం జరిగిందని గుర్తు చేశారు.

**అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాల రచన**

బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ నిర్మాణాన్నిస్ఫూర్తిగా తీసుకొని ఆఫ్రికా,దక్షిణ అమెరికా దేశాలు వారి దేశాల రాజ్యాంగాన్ని రచించాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కొనియాడారు.గత నెలలో ఐడీఓసీ లో జగ్జీవన్ రామ్,అంబేద్కర్ జయంతి వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించామని,అన్ని శాఖల జిల్లా అధికారులు జయంతి వేడుకలకు హాజరయ్యారని తెలిపారు.అంబేద్కర్ విశ్వ నాయకుడని పేర్కొన్నారు.ఆయన అందరి వారు అని తెలిపారు.రోగాలు, యుద్ధాలు ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు నమోదు కావడం లేదని, దేశంలో గత ఏడాది4,80,000 ప్రమాదాలు జరిగాయని,దానిలో 1,70,000మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే వీటిని దూరం చేయవచ్చని తెలిపారు.ఎస్సీ, ఇతర రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ, హాస్టళ్ల పర్యవేక్షణకు మండల,జిల్లా స్థాయి అధికారులను నియమించామని,వారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి.. ఏర్పాట్లు పరిశీలిస్తున్నారని వివరించారు . ఎస్సీ హాస్టల్లోని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఇటీవల నిర్వహించామని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ రకాల వాహనాలు అందుబాటులో ఉన్నాయని పూర్తి వివరాలకు ఈడీఎస్సీ కార్పొరేషన్ అధికారుల్ని సంప్రదించాలని సూచించారు.జయంతి వేడుకల సందర్భంగా పలువురు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

**పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తాం..**

అందరికీ పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.బీఆర్ అంబేద్కర్ ఆశయం మేరకు పిల్లలకు మంచి విద్యను అందించాలని, ఐక్యత ఇతర అంశాలను బోధించాలని సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అరైవ్ అలైవ్ లో భాగంగా జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అలాగే జిల్లాలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.వాకథన్ కార్యక్రమం..డ్రైవర్లకు కంటి పరీక్షలు ఇతర కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.ఈ వారంలో పోలీస్ శాఖ తరఫున వివిధ కార్యక్రమాలు చేస్తామని వివరించారు.గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ..మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు.మైనర్లు వాహనాలు నడపవద్దని ఒకవేళ నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపా రెడ్డి,రాజు,ఆర్డీఓ వెంకటేశ్వర్లు,డీఎస్పీ నాగేంద్రచారి,ఎస్సీసంక్షేమశాఖ అధికారి రవీందర్ రెడ్డి,ఏఎస్ డబ్ల్యూఓ విజయ లక్ష్మి,వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధసంఘాలప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**చురకలు విలేకరి, జగిత్యాల ఏప్రిల్ 14 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజెన్స్, పెన్షనర్స్, టీ భీసీ జేఏ సి సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల జిల్లా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఆ సంఘాల అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం తహసీల్ చౌ రాస్తా లోని అంబేద్కర్ విగ్రహం కు, కార్యాలయం లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసిన అనంతరం 12మంది నిరుపేద లకు గొడుగులు, పా ద రక్షలు హరి అశోక్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమం



లో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల హక్కులకు భంగం కలుగకుండా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం రక్షణ కవచంలా ఉన్నదన్నారు.అంబేద్కర్ ఫోటో భారత కరెన్సీ నోట్లపై ముద్రించాలని అన్ని పార్టీల రాజకీయాలకతీతంగా కేంద్రం పై ఒత్తిడి తేవాలని, తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో తీర్మానం చేయించి కేంద్రప్రభుత్వం కు పంపాలని కోరారు.ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్, టీ భీసీ జేఏ సీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వ నాతం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్,మైనారిటీ నేత ఎం. డి. యాకూబ్, టీ భీసీ జేఏ సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్,జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మన్ జిల్లా రైతు జేఏ సీ అధ్యక్షులు పుప్పాల కిషోర్ కుమార్,, డివిజన్ అధ్యక్షులు పుప్పాల నర్సింగారావు, యువజన అధ్యక్షులు కూసరి అనిల్ కుమార్, నియోజకవర్గం అధ్యక్షులు పంబాల రాం కుమార్, మహిళా జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగము జలజ, సింగం పద్మ,కరుణ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలి



**-వంతెన నిర్మాణం పనుల దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపులపై ప్రత్యేక చర్యలు**
**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 14 :** నిజామాబాద్ హైవేపై వంతెన నిర్మాణ పనుల దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపుల పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని నిజామాబాద్ హైవేపై మంచినీళ్ల బావి వద్ద వంతెన నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాలను నివారించేందుకు జిల్లా పోలీసులు ప్రత్యేక ట్రాఫిక్ మళ్లింపు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించారు. పనుల సమయంలో వాహన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ట్రాఫిక్ సజావుగా నడిచేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వంతెన నిర్మాణం జరుగుతున్న ప్రాంతం ముఖ్య రహదారిపై ఉండటంతో రోజువారీ వాహన రాకపోకలు అధికంగా ఉంటాయని,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ వారు తెలిపిన ప్రత్యామ్నాయ మార్గాలను ప్రజలు, వాహన దారులు అనుసరించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో తాత్కాలిక మార్పులు ఉండటంతో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వంతెన నిర్మాణ పనులు జరుగుతున ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు, రాత్రి సమయంలో రిఫ్లెక్టివ్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో బ్లూమింగ్ వోకేషనల్ కళాశాల ప్రభంజనం







**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 14 :** ఇంటర్మీడియట్ ఫలితాలలో నగరంలోని రేకుర్తి సూర్య నగర్ లో గల బ్లూమింగ్ ఒకేషనల్ జూనియర్ కళాశాల కరీంనగర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రభంజనం సృష్టించారు.పి.హారిక ఎంపిహెచ్ డబ్ల్యు రెండవ సంవత్సరం 949/1000, జె. అక్షయ ఎం పి హెచ్ డబ్ల్యు రెండవ సంవత్సరం సంవత్సరం 921/1000, పి. అంజలి ఐ అండ్ ఎం మొదటి సంవత్సరం 472/500, జి కృష్ణవేణి ఎంపిహెచ్ డబ్ల్యు మొదటి సంవత్సరం 442/500, ఎండి అఫ్రోజ్ ఎం పి హెచ్ డబ్ల్యు మొదటి సంవత్సరం 436/500,ఎమ్మెల్టీ రెండవ సంవత్సరం సతీష్ 846/1000లు అద్భుతమైన ఫలితాలను సాధించి విజయ దుందుభి మోగించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎంఏ ఖుద్దూస్ మాట్లాడుతూ బ్లూమింగ్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తమ కళాశాల సిబ్బంది కృషి, మార్గదర్శకత్వం వల్ల ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని విజేతలైన విద్యార్థులను, అధ్యాపక టీమును, సిబ్బందిని అభినందించారు. భవిష్యత్తు లో ఈ వృత్తి విద్య కోర్సుల ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వ అటు విదేశాలలో మంచి డిమాండ్ తో కూడిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వి నిర్మల, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.